ఆదిలాబాద్-మంచిర్యాల
సూర్య
www.suryaaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
మంగళవారం 24 డిసెంబర్ 2024 , పేజీలు 07

## టేకు చెక్కలు పట్టుకున్న అటవీశాఖ టాస్క్ ఫోర్స్

**ఇచ్చోడ, డిసెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ :**



మండల కేంద్రంలోని సిరిచేలమా ఎల్లమ్మ గూడ అటవీ ప్రాంతంలో సోదాలు నిర్వయించంగా అడవిలో అక్రమంగా నరికి చెక్కలు కోసిన చోట 30 వేల విలువైన 20 టేకు చెక్కలు పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఎఫ్.ఆర్.ఓ శ్రీనివాస్ రెడ్డి ఆదిలాబాద్ తెలిపినారు. వాటిని జప్తు చేసి సిర్చేలమ క్వార్టర్ కి తరలించి కేసు నమోదు చేసి నేరస్థుల గురించి విచారణ జరుపుతున్నట్లు తెలిపినారు ప్రాథమిక విచారణలో గుండాల గ్రామానికి సంబందించిన నలుగురు ఉన్నట్లు తెలిసినదని చెప్పినారు. ఈ తనకిలో డీ వై . ఆర్.ఓ కవిత, బీటు ఆది కారులు సజన్ లాల్, శ్యామసుందర్, సుభాష్, సచిన్, స్వాతి మరియు బేస్ క్యాంప్ టీం డ్రైవర్ సమాధాన్ పాల్గొన్నారు.

# బోటింగ్ పార్కింగ్ పై పట్టింపేది..?



- జాడ లేని పర్యాటకాభివృద్ధి
- బోట్, పార్క్ పేరుతో రూ. 75 లక్షలు వృధా
- ముళ్ల పొదలకు నిలయంగా పార్క్
- ఎమ్మెల్యే పట్టించుకోవాలని స్థానికుల వినతి

2వ పేజీలో

### ప్రజావాణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం వేలాల ఎం. పి. పి. జాడి యేసయ్య వేలాల శివారులో జరుగుతున్న ఇరిగేషన్ వారి ఇసుక క్వారీలో అవకతవకలు నెలకొన్నాయని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అధికారులు నిబంధనలు పాటిస్తూ ఇసుక తీసుకునేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. ( మిగితా... 2లో )

### ప్రజావాణి దరఖాస్తులను

## క్షేత్రస్థాయిలో పరిశీలించి

### త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ రెడ్డి భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి



లోకేశ్వరరావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దహేగాం మండల కేంద్రానికి చెందిన ఎరుగంటి చంద్రయ్య మండలంలో అనర్హులకు కళ్యాణలక్ష్మి పథకం వర్తింప చేశారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.రెబ్బెన మండలం వంకులం గ్రామస్తులు రాళ్లపేట గ్రామపంచాయతీ నుండి విడదీసి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికల్ పేట మండలం గుండేపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో 100 శాతం గిరిజనులు నివసిస్తున్నందున కమ్మర్ గాం గ్రామపంచాయతీ నుండి తొలగించి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ( మిగితా... 2లో )

### ప్రజల సమస్యలను

## త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను



ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు.పేదరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మూడు పూటల కామన్ డైట్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ( మిగితా... 2లో )

## నీటి సంరక్షణ పనుల సంబంధిత వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జల శక్తి అభియాన్ కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా జల్ సంచాయ్ పోర్టల్ లో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు,



మున్సిపల్, అటవీ శాఖ అధికారులతో జల శక్తి అభియాన్ కార్యక్రమం కింద చేపట్టిన పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జల శక్తి అభియాన్ క్రింద జల్ సంచాయ్ - జన్ భాగీరధి కార్యక్రమంలో భాగంగా మార్చి 9, 2024 నుండి చేపట్టిన పనులకు సంబంధించి శాఖల వారీగా ప్రభుత్వం వివరాలు సేకరించి, ఇట్టి సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా జల్ సంచాయ్ పోర్టల్ లో స్పష్టంగా నమోదు చేయాలని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, అటవీ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 24 డిసెంబర్ 2024

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...



మంచిర్యాల పట్టణంలోని రామ్ నగర్ కు చెందిన బొమ్మ కంటి శ్రీనివాస్ తనకు మంచిర్యాల శివారులో గల భూమికి సంబంధించి ధరణిలో తన పేరును పట్టాదారుగా నమోదు చేసి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన జాడి కళ్యాణ్ చక్రవర్తి తమకు లక్షెట్టిపేట మండలం వెంకట్రావు పేట గ్రామ శివారులో తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని తప్పుడు పత్రాలు సృష్టించి అసలైన పత్రాలుగా చలామణి చేస్తున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం కాసిపేట గ్రామానికి చెందిన సుంకరి విక్రమ్ తమ తండ్రిగారి పేరిట గల భూమిని గత 50 సంవత్సరాలుగా తమ కుటుంబం సాగు చేసుకుంటూ జీవిస్తుందని, ఇప్పుడు కొంతమంది అక్రమంగా ఇట్టి భూమిని ఆక్రమించుకోవడంతో పాటు తిరిగి మాపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన బి. శ్రీదేవి తనకు ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం కింద సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన పెద్దపల్లి సరస్వతి మండలంలోని వడల్ గ్రామ శివారులో తమ తండ్రి పేరిట గల భూమిని తమకు తెలియకుండా తన సోదరులు విరాసత్ పట్టా చేసుకున్నారని, ఇట్టి పట్టాను రద్దు పరచి తనకు వాటా ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోటింగ్, పార్క్ పై పట్టింపేది?

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్ :**
లక్షెట్టిపేట మున్సిపాలిటీలో పాలకుల నిర్లక్ష్యంతో పర్యాటక అభివృద్ధికి అడుగు పడటం లేదు. పట్టణాన్ని ఆనుకొని గోదావరి ఉన్నప్పటికీ బోటింగ్ అందుబాటులోకి రాలేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జగిత్యాల నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వరకు బోటింగ్ అవకాశాలు ఉన్నప్పటికీ కేవలం వెల్గటూర్ మండలంలోని కోటిలింగాలలో మాత్రమే బోటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో కోటిలింగాల తీరం వద్ద దేవాలయ అభివృద్ధి పనులతోపాటు బోటింగ్ తో పర్యాటకుల తాకిడి పెరిగింది. ముఖ్యంగా శని, ఆదివారాలు, సెలవు రోజుల్లో కుటుంబ సమేతంగా పర్యాటకులు ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వా దిస్తున్నారు. రెండు స్పీడ్ బోట్లు రూ.50 రుసుంతో 10 నుంచి 12 నిమి షాల వ్యవధితో పర్యాటకులను గోదావరి నది జలాల్లో తిప్పుతున్నామని కోటిలింగాల ఏరియా పర్యాటక మేనేజర్ తెలిపారు. లక్షెట్టి పేట గోదావరి తీరంలో బోటింగ్ ను పర్యాటకులకు అందుబాటు లోకి తెస్తామన్న అప్పటి ఎమ్మెల్యే దివాకర్ రావు ఇచ్చిన హామీ నేటికి కార్యరూపం దాల్చలేదు. సుమారు రెండేళ్ల క్రితం ఒక బోట్ను మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ప్రారంభించారు. అనంతరం గోదావరి తీరంలో జెట్టి ఏర్పాట్లు చేయక పోవడంతో బోట్ను కోటిలింగాలకు తరలించారు.

**పార్క్ పేరుతో రూ. 65 లక్షలు వృధా**

మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా 10 ఎకరాల్లో గోదావరి తీరాన పార్కు ఏర్పాటు చేశారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ సేకరణలో భాగంగా ముంపునకు గురైన భూమిలో మున్సిపాలిటీ పార్కు కోసం తీర్మానం చేశారు.గోదావరి తీరాన గల పాక్షిక ముంపు భాగంలో సుమారు 10 ఎకరాలను పార్కు కోసం అప్పటి కలెక్టర్ భారతి హోళికేరి ఆదేశాలతో సర్వే చేసి స్థలాన్ని గుర్తించారు. పార్కులో ఫౌంటెయిన్, మెష్, గ్రీనరీ, హైమాస్ట్ లైటింగ్, పాస్ వే, ఎంట్రన్స్ ప్లాజా, హ్యాట్ టైప్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలి కానీ ఆచరణలో శూన్యమనే అవేవి లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ పాలకవర్గంలోని ఓ కీలక నేత బోటింగ్, పార్కు నిర్మాణ పనులను దక్కించుకుని పనులను అప్పట్లోనే సక్రమంగా చేయలేదనే విమర్శలున్నాయి.

లక్షెట్టిపేట నుంచి కోటిలింగాలకు రెండు స్పీడ్ బోట్లతో బోటింగ్ కోసం ఎమ్మెల్యే ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ.10 లక్షలు, పార్కు కోసం రూ.65 లక్షలు టీయూఎఫ్ఐడీసీ నిధులు మంజూరు చేశారు. బోటింగ్, పార్కు నిర్మాణాలు మున్సిపల్ పాలక,అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో ప్రజలకు అందుబాటులోకి రాకుండా పోతున్నాయి.



**పార్క్ పేరుతో నిధులు స్వాహా**
**- బాణాల రమేష్, కాంగ్రెస్ నాయకులు, లక్షెట్టిపేట**

పట్టణంలో పార్క్, క్రీడా ప్రాంగణం పేరుతో మున్సిపల్ పాలక వర్గం నిధులు స్వాహా చేశారు. ఇప్పుడు అన్ని ముళ్ల పొదలు పెరిగి, మందుబాబులకు అడ్డాగా ఆ ప్రాంతం మారింది. ప్రజా ధనాన్ని పార్క్, బోటింగ్, క్రీడా ప్రాంగణం అని వృధా చేశారు.



**పార్క్ను అందుబాటులోకి తేవాలి.**
**- లింగంపల్లి భాను చందర్, లక్షెట్టిపేట**

ప్రజల ఆహ్లాదం,వాకింగ్, ఇతర వ్యాయామాల కోసం పార్క్ ను అందుబాటులోకి తీసుకురావాలి. కోటిలింగాల నుంచి మనకు బోటింగ్ ఏర్పాటు అయ్యేలా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా

### పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి..



ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని జనకాపూర్కు చెందిన గుండా కార్తీక్ ఇంటి నిర్మాణం కొరకు మున్సిపల్ అనుమతి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామానికి చెందిన కవిత మండల్ తన పేరిట గల పట్టా భూమిలో నుండి 5 గుంటల భూమిని తొలగించినందున సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం రణవెల్లి గ్రామానికి చెందిన రౌతు శ్యామ్ రావు తన పేరిట గల పట్టా భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని, తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామానికి చెందిన గుడిసెల పద్మ తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన అబిద్ ఖాన్ సదరం శిబిరం కొరకు స్లాట్ బుకింగ్ కానందున బుకింగ్ అయ్యేలా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం సుర్దాపూర్ గ్రామానికి చెందిన బామినే నామ్ దేవ్ తనకు శిబిరంలో దివ్యాంగ పరీక్షలు పూర్తయ్యాయని సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు ఉత్తమ మండలంలో గల ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలను తరచుగా సందర్శించి అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్లవాయి గ్రామపంచాయతీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి

**జైనూర్ డిసెంబర్ 23 మేజర్ సూర్య న్యూస్**
ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు పోటీ పరీక్ష కొరకు డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేసి గ్రంథాలయంలో అన్ని రకాల సౌకర్యాలు కలపించాలి చేయాలనే ఆలోచనతో భవనంమరియు పరిసరాల స్థలాన్ని పరిశీలిస్తున్నామని అడిషనల్ కలెక్టర్ అన్నారు.అనంతరం హైమన్ డార్ఫ్ మ్యూజియం,కాటేజ్ గెస్ట్ హౌస్ భవన్, పద్మశ్రీ కనకరాజు గుస్సాడి శిక్షణ కేంద్రాలను సందర్శించి అడిగి తెలుసుకున్నారు.ఆదివాసీ ఆత్మబంధువు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ వర్ధంతి సభను జనవరి 11-12-2025 శనివారం జరిగే స్మారక సభను ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేయాలని, అడిషనల్ కలెక్టర్ వినతి పత్రం ఇచ్చిన డార్ఫ్ యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కుంరం భీమ్ జిల్లా డిల్లీ ఓ ఉమర్ హుస్సేన్, ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి.మండల తాసిల్దార్ బీర్షా, ఏపిఎం సుజాత, గ్రామపంచాయతీ కార్యదర్శి మనోజ్.టీపీ గులాబ్ సింగ్, గ్రామస్తులు మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్ రావ్.. మాజీ ఉపసర్పంచ్ జుగ్నక సావిత్ర ధర్మేందర్,మార్కెట్ కమిటీ మెంబెర్ మండడి లింగు, డార్ఫ్ యూత్ సభ్యులు యాదోవ్, సోమేశ్, రాజేష్, నందు,సంతోష్, రాము,సీత,పరమేశ్వరి తదితరులు ఉన్నారు.



## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...

ప్రత్యేక అధికారులంతా నిరంతరం వసతి గృహాల్లో అమలవుతున్న కామన్ డైట్ విధానాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఆ తర్వాత ఇటీవలే జాతీయ స్థాయిలో అవార్డులు సాధించిన గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ముమ్ముందు జిల్లా ఖ్యాతిని మరింత చాటాలని ఆకాంక్షించారు. అధికారులు, సిబ్బంది మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో అవార్డు సాధించడానికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపి అవార్డు స్వీకరణ సందర్భంగా కలిగిన అనుభవాలను అధికారులతో పంచుకున్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతి సామర్థ్యాన్ని పెంచాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతి సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని



సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అధికారులు, పారిశ్రామికవేత్తలు, రైస్ మిల్లుల యజమానులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఎస్.పి.ఎం. ప్రతినిధులతో జిల్లా స్థాయి ఎగుమతుల సామర్థ్యం పెంపుదల అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్ కాగితపు మిల్లు నుండి కాగితం ఉత్పత్తులు సుమారు 1 వేయి 200 టన్నుల ఉత్పత్తి చేసి దుబాయ్, ఒమన్ లాంటి దేశాలకు సుమారు 7 కోట్ల రూపాయల విలువైన ఉత్పత్తులను ఎగుమతి చేయడం జరిగిందని, ఈ ప్రాంతంలో లభించే నాణ్యమైన పత్తిని అధికంగా బంగ్లాదేశ్ దేశానికి ఎగుమతి చేయడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన బియ్యాన్ని పండించడం ద్వారా బంగ్లాదేశ్, ఉగాండా, మలేషియా, సింగపూర్ లాంటి దేశాలలో మన దేశం ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని, తద్వారా రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, ఈ క్రమంలో పంట సాగుకు రైతులను ప్రోత్సహిస్తూ అధిక దిగుబడి సాధించే విధంగా సన్నద్ధం చేయాలని తెలిపారు.వెదురుతో తయారుచేసిన అలంకరణ వస్తువులు, చిరుధాన్యాలు,తేనె లాంటి ఆరోగ్యకరమైన ఉత్పత్తులకు జిల్లాలో నెలకొన్న పరిస్థితులు పూర్తి అనుకూలంగా ఉంటాయని, ఈ నేపథ్యంలో నాణ్యమైన ఉత్పత్తుల ఉత్పాదకతను పెంచి ఎగుమతి సామర్థ్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం.అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా మత్స్యశాఖ ఎ.డి.సాంబశివరావు, ఉద్యానవన శాఖ అధికారి నదీమ్, సిర్పూర్ కాగితపు మిల్లు ప్రతినిధులు, రైస్ మిల్లర్లు, జిన్నింగ్ మిల్లుల యజమానులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### లైంగిక వేదింపుల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

**- దొంగ్రి ప్రవీణ్ కుమార్**

**వాంకిడి,సూర్య మేజర్ న్యూస్**

బాలలపై జరిగే లైంగిక వేదింపులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ దొంగ్రి ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు 'ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు, సంరక్షణ చట్టాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం దేశంలో ఏదో ఒకచోట బాలలపై లైంగిక వేధింపులు జరుగుతూనే ఉన్నాయని, వాటి పట్ల బాలికలకు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం హక్కు తదితర హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి ఘటనలు మీ దృష్టికి వస్తే వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు లేదా 1098 నంబరుకు సమాచారం అందించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, తీసుకోవల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీధర్, కిరణ్, చైల్డ్ హెల్ప్ న్ సూపర్వైజర్లు నాసీర్ ఉస్మాన్, దుర్గం పితాంబర్, సుగుణ, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లలు, మహిళల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సి.డి.పి.ఓ.లు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని. సిడిపిఓలు, సూపర్ వైజర్ లు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం సందర్శించి పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో 4 బాల్య వివాహాలపై సమాచారం అందగా 4 బాల్య వివాహాలను నిలుపుదల చేయడం జరిగిందని, మిస్సింగ్ / రన్ అవే లో 10 మంది పిల్లలకు కౌన్సిలింగ్ అందించి తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. పాఠశాలల నుండి డ్రాప్ అవుట్ అయిన పిల్లలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ అందించి తిరిగి పాఠశాలలకు వచ్చే విధంగా తల్లిదండ్రుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన 147 కేసులలో ఉన్న పిల్లల సంరక్షణకు హోం విజిట్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపేందుకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో జనవరి నుండి 15-18 సంవత్సరాల వయసు గల బాల కార్మికులను గుర్తించడం జరిగిందని తెలిపారు. పోక్సో కింద జనవరి నుండి 20 కేసులు గుర్తించడం జరిగిందని, గృహహింసకి సంబంధించి బాధితులకు, కారకులకు కౌన్సిలింగ్ అందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్-2023 నుండి ఇప్పటివరకు జిల్లాలో 308 అవగాహన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఊబకాయం సమస్యకు సంబంధించి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను గమనించాలని, అంగన్వాడీ కేంద్రాలలో విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే నిబంధనలకు లోబడి సంబంధిత సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచే విధంగా టీచర్లు కృషి చేయాలని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా లైంగిక, గృహహింస బాధితులకు ఆశ్రయం కల్పించి కౌన్సిలింగ్ అందించడం ద్వారా వారి సంక్షేమంపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ ఉత్సవాల్లో నల్ల బడ్జీలతో కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

**- కాంట్రాక్ట్ కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం వివక్షను వీడాలి- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్**

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం వివక్షను వీడాలని సింగరేణి ఆవిర్భావ ఉత్సవాలలో విధులు నిర్వహిస్తూనే నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. సింగరేణి ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏరియాలోని అన్ని విభాగాలలో కాంట్రాక్టు కార్మికులు సోమవారం నల్ల బ్యాడ్జిలను ధరించి విధులు నిర్వహిస్తూ, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదంతో సింగరేణి యాజమాన్యం గొప్పగా ప్రచారం చేసుకుంటుంది తప్ప ఆచరణలో పూర్తిగా విఫలమైందని, సింగరేణిలో అధికారుల కుటుంబం, పర్మినెంట్ కార్మికుల కుటుంబం, కాంట్రాక్టు కార్మికుల కుటుంబం అంటూ యాజమాన్యం విభజించి పాలించు అనే విధంగా వ్యవహరిస్తుందని



విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులంటే కట్టు బానిసలుగా, రెండవ తరగతి పౌరులుగా అడుగడుగునా వివక్షతని చూపిస్తుందని మండిపడ్డారు. కోల్ ఇండియా వేతనాల అమలులో, కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించడంలో, క్యాంటీన్ సౌకర్యం, పండగ, జాతీయ సెలవుల అమలులో, వృత్తి పన్ను మినహాయింపులు, ఖాళీ క్వార్టర్లు ఇప్పించడంలో, కేటగిరి ఆధారంగా వేతనాలు ఇవ్వడంలో, మైన్స్ చట్టం, కాంట్రాక్ట్ లేబర్ చట్టం, ఇతర చట్టాల అమలు, స్వీట్స్ పంపిణీలో, వేతనాలను సకాలంలో చెల్లించడంలో, ఇలా ప్రతి విషయంలో కాంట్రాక్టు కార్మికుల పైన యాజమాన్యం వివక్షను, నిర్లక్ష్యమే ప్రదర్శిస్తుందని యాజమాన్యం తీరుపై విరుచుకుపడ్డారు. అడుగడుగునా కాంట్రాక్టు కార్మికులపై సింగరేణి యాజమాన్యం వివక్షను, నిర్లక్ష్యాన్ని పాటిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల విషయంలో సానుకూలంగా ఉన్నామంటూనే, తీయటి మాటలు చెబుతూ, వారి వేతనాలు పెంపుదలపై, సమస్యలు పరిష్కరించడంలో మాత్రం ముందుకు రాకపోవడం వదం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సింగరేణి వ్యాప్తంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలలో నిరసన డిమాండ్ల బ్యాడ్జీలతో కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేశారని వారికి విప్లవాభి వందనాలు తెలిపారు. జరిగిన అగ్రిమెంట్ అంశాలను అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల విషయంలో స్పందించి, సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు రావాలని, లేని పక్షంలో మరో మహత్తర పోరాటానికి కార్మిక వర్గాన్ని సిద్ధం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలకు చెందిన కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**

డాక్టర్ చౌదరి చరణ్ సింగ్ భారత మాజీ ప్రధాని రైతు విజేత జన్మదినం సందర్భంగా సోమవారం రోజున బెల్లంపల్లి వ్యవసాయ కార్యాలయంలో తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు



హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగతి రవి, మంచిర్యాల జిల్లా తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు ఇందూర్ తిరుపతి, జిల్లా తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి పుల్లం మణికంఠ, రైతు నాయకులు కొండపల్లి శరత్, బెల్లంపల్లి ఏడిఓ కార్యాలయం ఏవో ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# కరుణామయుని నిలయం ...కడురమణీయం

**-రాష్ట్రం లోనే రెండో అతిపెద్ద చర్చి**

**-బ్రిటిష్ దొరల పాలనలో పునాది**

**-ఏటా క్రిస్మస్, పునరుత్థాన జాతరలు**

**-పేద విద్యార్థులకు విద్యానిధి.**

**-60 ఎకరాల్లో ఎటు చూసినా పచ్చదనమే**

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :**

"క్షమాగుణం" క్రైస్తవ మతానికి మూలాధారం. ఏసుప్రభును శిలువపై వేలాడదీసిన సందర్భంలో 'ఓ తండ్రి ఈ బిడ్డలు ఏమి చేయుచున్నారో వీరికి తెలియదు.దయతో వీరిని క్షమింపుము' అంటూ యేసుక్రీస్తు పలికిన మాటలు క్షమాగుణం గొప్పతనాన్ని తెలియజేస్తున్నాయి. పట్టణంలోని ఆనాటి బ్రిటిష్ దొరల కాలంలో నిర్మించిన కరుణమయుని నిలయం నేటికి చెక్కుచెదరకుండా ప్రకృతి రమణీయతల నడుమ ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతూ చారిత్రక నిర్మాణంగా వెలసిల్లుతున్నది. మెదక్ తర్వాత తెలంగాణ రాష్ట్ర రెండో అతిపెద్ద చర్చిగా ప్రసిద్ధికెక్కింది. పర్యాటక కేంద్రంగాను,బీద విద్యార్థులకు విద్యానిధి గాను ఎటూ చూసిన నిండు పచ్చదనంతో సేవలందిస్తోంది. చారిత్రక కట్టడంగా ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్న సీ ఎస్ ఐ చర్చి పై 'ఆంధ్ర జ్యోతి ' ప్రత్యేక కథనం.

### చర్చిపూర్వపరాలు.....

మున్సిపాలిటీ పరిధిలోని మోదేలలో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా చర్చికి ఈ ఏడాదితో 92 వసంతాలు పూర్తి చేసుకుంది. 1928లో ఇంగ్లాండ్ కు చెందిన క్రైస్తవ మత ప్రచారకుడు సీ జీ అర్లి ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఆ సమయంలో ఇక్కడ కరువు కాటకాలు విలయ తాండవం చేస్తున్నాయి. ప్రజలకు తినడానికి తిండి లేక రోగాల పాలవడం, ఉపాధి,వైద్య సౌకర్యాలు లేకపోవడంతో సీ జీ అర్లి ఇక్కడి ప్రజల కోసం ఉపాధి,ఆసుపత్రి,వైద్య సౌకర్యాలు, పాఠశాల నిర్మాణాలను చేపట్టడానికి ముందుగా చర్చి నిర్మాణానికి పూనుకున్నట్లు చరిత్ర కారులు చెబుతున్నారు. అనంతరం 'లాంట్' ఆధ్వర్యంలో చర్చి నిర్మాణానికి 1930లో శంకుస్థాపన చేయగా 1934 లో హెచ్ బర్డ్ హాయంలో చర్చి నిర్మాణం పూర్తయింది. ఈ చర్చి రెవరెండ్ పాస్నెట్ దొర సీ ఎస్ ఐ చర్చిగా నామకరణం చేసి ప్రారంభించారు. సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో పచ్చని టేకు చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ చర్చి భక్తులను,పర్యాటకులను అమితంగా ఆకట్టుకుంటున్నది. చర్చి నిర్మాణానికి మహారాష్ట్ర నుంచి నిపుణులైన శిల్పులను రప్పించడంతో పాటు లక్షెట్టిపెట్ చుట్టూ పక్కల ప్రాంతాలైన గూడెం గుట్ట, గ ం వ్వ ల




గుట్ట,పెద్దయ్య గుట్ట ల నుంచి రాళ్లను తెప్పించి చర్చి నిర్మాణానికి వాడారు. ముఖ్యంగా ఇంగ్లండ్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన రంగురాళ్లతో కూడిన అద్దాలు, యేసుక్రీస్తు చిత్ర పటం నేటికి చెక్కుచెదరకుండా ఉండటం మరో విశేషం.

### చర్చినిర్మాణ విశిష్టత....

చర్చి నిర్మాణం ఎన్నో విశిష్ఠతలతో కూడుకున్నది. గోథిక్ విధానంలో చర్చి మొత్తం వైశ్యాల్యం 95 ఫీట్ల తో పాటు చుట్టూ వెడల్పు 45 ఫీట్లుగా ఉన్నది.అదేవిధంగా చర్చి ప్రాంగణ వైశ్యాల్యం 70 ఫీట్ల తో పాటు చుట్టూ గొలుసులతో 46 దిమ్మెలను కలిగి ఉన్నది. ఒకేసారి సుమారు 500 మంది భక్తులు సామూహికంగా ప్రార్ధన చేసేలా నిర్మించారు. చర్చి లో మొత్తం 18 ఏకాశిల స్తంభాలుండగా,ధర్మ శాస్త్రంలోని ప్రత్యేక చిహ్నాలు 26 ఉన్నాయి. ఇంగ్లండ్ నుంచి విలువైన సామగ్రి ని తెప్పించడంతో పాటు చర్చి నిర్మాణ ప్లానును వేసిన ఘనత రెవరెండ్ లాంట్ దొరకు దక్కింది.

### క్రిస్మస్,పునరుత్థాన పండుగలకు భక్తులతో కిటకిట


ప్రతి ఏటా నిర్వహించే క్రిస్మస్, ఏసు పునఃరుత్థాన పండుగలకు జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ , తమిళనాడు, కర్ణాటక, కేరళ నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. కొందరు అమెరికా, ఇంగ్లండ్ నుంచి కూడా ఇక్కడికి రావడం విశేషం. ప్రతి ఏటా డిసెంబర్ నెలలో వచ్చే క్రిస్మస్ వేడుకలకు చర్చిని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తారు.క్రిస్మస్ సందర్భంగా మూడు రోజుల ముందు నుంచే పలు స ం ( ప దా య ం కార్యక్రమాలైనటువంటి పశువుల పాక ఆరాధన, క్రిస్మస్ ట్రీ, క్రిస్మస్ క్యారెల్స్,చర్చి ముస్తాబుతో పాటు బీదలకు అన్న, వస్త్రదానం నిర్వహిస్తారు. అదే విధంగా ఏటా ఏప్రిల్ 25,26 తేదీల్లో యేసు క్రీస్తు పునఃరుత్థాన ప్రాంతీయ జాతరకు వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు.జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపెట్, దొనబండ పాస్టరేట్ల సహకారంతో రెండు రోజులు ఈ ప్రాంతీయ జాతరను నిర్వహిస్తారు.మొదటి రోజు మెదక్ అధ్యక్ష మండలం క్రైస్తవ గురువులు, పలు జిల్లాల నుంచి వచ్చే బిషప్ ల ఆధ్వర్యంలో ఈ జాతర ప్రారంభమవుతుంది. రెండవ రోజు వేకువ జాముననే చర్చి పరిసరాల్లో శిలువ గుట్టపై ఈస్టర్ సన్ రైజ్ ప్రార్ధనలు నిర్వహిస్తారు.అదే విధంగా రెండు రోజులు రాత్రంతా ఫ్లడ్ లైట్ల వెలుతురులో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### చర్చిసహకారంతో విద్యాదానం.....

1928లో ఏర్పడిన వరుస కరువులతో అల్లాడిన ఉత్కూర్, మోడెల, లక్షెట్టిపెట్, కొత్తూరు గ్రామాలకు చెందిన జనాల ఆకలి తీర్చడంలో భాగంగా పనికి ఆహారం కింద చర్చి నిర్మాణాన్ని ప్రారంభించినట్లు అక్కడ ఏర్పాటు చేయబడిన రాగితో చేసిన శిలశాసనంను బట్టి తెలుస్తుంది. చర్చికి అనుబంధంగా బీద విద్యార్థుల కోసం పాఠశాల,సీఎస్ఐ రైడల్ వసతి గృహం, ధర్మశాల,వైద్యశాలను నిర్మించారు. ఆ రోజుల్లో చర్చి ఆధ్వర్యంలో నడిచిన మిషనరీ విద్య, వైద్య సదుపాయాలను జిల్లా వాసులే కాకుండా మహారాష్ట్ర వాసులు ఇక్కడికి వచ్చి వైద్య సేవలు పొందేవారు. కాగా, ఇప్పటికీ సుమారు 60 మంది నిరుపేద విద్యార్థులు సీఎస్ఐ రైడల్ హాస్టల్లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నట్లుగా ప్రిన్సిపాల్ తెలిపారు. విద్య,వసతి పూర్తి ఉచితంగా అందించడంలో చర్చి సహకారం ఎంతో ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. ఆదే విధంగా సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో నెలకొన్న ఈ చర్చి పరిసరాల్లో ఎటు చూసినా అత్యద్భుతంగా 1500 టేకు చెట్లతో పాటు మర్రి,వేప లాంటి వృక్షాలు ప్రకృతి ప్రేమికులకు పచ్చదనాన్ని పంచుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో పట్టణానికి చెందిన వైద్యులు, ఉద్యోగులు,వ్యాపారులు ఈ పరిసరాల్లో వ్యాయామం చేస్తూ ఉల్లాసంగా, ఉత్సహంగా గడుపుతారు. కారు,బైక్ డ్రైవింగ్ నేర్చుకునే వారు ఈ మైదానంలో ప్రాక్టీసు చేసుకోవడానికి అనువైన స్థలం.

### బీదల అభ్యున్నతి కోసమే చర్చి నిర్మించారు

### - రెవరెండ్.బీ.కరుణాకర్ రావు, ప్రెస్ బీటర్ ఇంఛార్జి, సీ ఎస్ ఐ చర్చి.



ఆనాడు బీద ప్రజల ఆకలి తీర్చడంతో పాటు విద్య,వైద్యం అందించాలని బ్రిటిష్ వారు చర్చి నిర్మాణం చేపట్టారు. కరువు కటకటాల నుంచి పనికి ఆహారం క్రింద ఈ చర్చి నిర్మాణం కొనసాగింది.ఎన్నో ఏళ్లుగా చర్చి ఆధ్వర్యంలో పలు రకాల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అదే విధంగా ఏటా క్రిస్మస్, పునరుత్తన పండుగలను ఘనంగా నిర్వహిస్తాం.ఇంగ్లండ్ నిర్మాణ శైలిలో ఉన్న ఈ చర్చి ఇంతవరకు చెక్కుచెదరకుండా ఉంది.అంతేకాకుండా చర్చి పరిధిలోని 60 ఎకరాల భూమిని అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు చుట్టూ ప్రహరీ నిర్మించాం.తెలంగాణ రాష్ట్రం లో రెండో అతిపెద్ద చర్చి మన లక్షెట్టిపెట్ లో ఉండటం మనందరికీ గర్వకారణం.చర్చ్ పెద్దల కమిటీ సహాయ సహకార సహాకారాలతో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడుతాం.

---

## ఖానాపూర్ జె.ఎఫ్.సి.ఎం కోర్టు ఏజీపీగా ఆసిఫ్ అలీ బాధ్యతల స్వీకరణ

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ జె.ఎఫ్.సి.ఎం కోర్టు ఏజీపీగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ద్వారా నియమితులైన న్యాయవాది ఆసిఫ్అలీ సోమవారం బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా స్థానిక కోర్టులో మెజిస్ట్రేట్ జితిన్ కుమార్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఖానాపూర్ కోర్టు తొలి ఏజీపీగా నియమితులైన ఆసిఫ్అలీని మెజిస్ట్రేట్ జితిన్‌కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వెంకట మహేంద్ర,మట్టేరి రాజశేఖర్,బాశెట్టి శివ,షబ్బీర్ పాషా, రాజలింగం, షేక్ అంజర్, ఖదీర్ తదితరులున్నారు.



---

## కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రతిపక్షల మాయలో పడొద్దు

**- ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నాం.**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**

**బోథ్, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ముఖ్యంగా విద్యారంగంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీలు, సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు,కేజీబీవీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందని అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుతం విద్యార్థులు చదువు మధ్యలో ఉన్నదని,ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే ఉందని ఈ సమయంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమమని బోథ్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు.10 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో విద్యావ్యవస్థ నీరు గారి పోయిందని, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు లేకుండానే ఇప్పుడు సమ్మె చేస్తున్న వారిపై భారం మోపి విద్యావ్యవస్థను నిర్వీర్యపరిచారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 11 వేల మంది రెగ్యులర్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశామని, ప్రస్తుతం జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారని,ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటికీ, కాంట్రాక్టు ఉద్యోగుల ఉద్యోగ భద్రతకుకట్టుబడి ఉన్నామని తెలిపారు.గతంలో ఉద్యోగులపై ఎస్మా ప్రయోగిస్తామని, సమ్మెలో పాల్గొంటే విధుల నుంచి తీసివేస్తామని భయపెట్టిన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇప్పుడు కాంట్రాక్టు ఉద్యోగుల శిబిరాలకు వద్ద వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని వారి మాయలో పడి వెనుకబడిన జిల్లాలలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును బజార్లోకి తీసుకురాకుండా చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని, ఉద్యోగ సంఘాలు పట్టు వీడి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికీ మంచి నీటిని అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## - ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్,సూర్య మేజర్ న్యూస్ :** మారుమూల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ కేంద్రాలలోని నిరు పేద కుటుంబాలకు మంచి నీటిని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో అమృత్ టు స్కిం కింద మంజూరైన నూతన త్రాగునీటి పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. గ్రామీణ పట్టణ కేంద్రాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడి దాహార్తిని తీర్చడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని,ప్రజా హితమే తమ ప్రభుత్వ అభిమతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనికెని దయానంద్, షబ్బీర్ పాషా, కావాలి సంతోష్, జన్నారపు శంకర్, పరిమి సురేష్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా స్వామి వారి శోభాయాత్ర

**కడెం,సూర్య మేజర్ న్యూస్ :**



కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో హనుమాన్ మందిర విగ్రహ ప్రారంభోత్సవం , హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు సోమవారం రోజున ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు కొనసాగే కార్యక్రమాల నిర్వహణకు ఆలయం ముస్తాబు అయ్యింది. సోమవారం ఉదయం నుండే గోపూజ, గణపతి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ పుర వీధుల గుండ స్వామి వారి శోభయాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు.



అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

### - ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్


**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు



కార్యాలయంలో 67 మంది లబ్ధిదారులకు 16 లక్షల 66 వేల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం నిత్యం పేద ప్రజల కోసం ఆలోచిస్తుందని, అభివృద్ధికే పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తుందని, చెప్పిందే చేస్తుందని అన్నారు. ఆపద సమయంలో సీఎం సహాయ నిధి రోగి కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగా నిలుస్తుందన్నారు. ప్రవేటు ఆసుపత్రులలో లక్షలలో అయ్యే వైద్య ఖర్చులను ప్రభుత్వ భరిస్తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం ఆపదలో ఉన్న రోగికి సంజీవినిలా పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనికేని దయానంద్, రాజురా సత్యం మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బరంపూర్ లో జాతీయ రైతు దినోత్సవం

**తలమడుగు డిసెంబర్ 23 సూర్య మెజర్ న్యూస్:** మండలంలోని బరంపూర్ గ్రామంలో మాజీ ప్రధాని చరణ్ సింగ్ జన్మదినోత్సవ శుభసందర్భంగా 5 గురు ఉత్తమ రైతులని గుర్తించి రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బోరన్న మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాలతో సత్కారించడం జరిగింది.తాను చేసిన రైతంగానికి కృషి ఫలితంగానే హరిత విప్లవం రైతంగానికి కృషి చేయడం ద్వారానే తన పుట్టిన రోజునే జాతీయ రైతు దినోత్సవన్నీ జరుపుకోవడం జరిగితుంది. దేశానికీ వెన్నుముక అయినటువంటి రైతే రారాజుగా వెలుగొందుతున్న రైతులకి ఆర్థిక సంక్షోభం మూలంగా తాను తీసుకున్నటువంటి నకిలీ విత్తనాలు, పంట దిగుబడులు రాకపోవడంతో రైతులు ఎందరో ఆత్మహత్యలు చేసుకున్న సందర్భం కనిపిస్తుంది. కానీ రైతులకి మద్దతు ధరతో పాటు సబ్సిడీ విత్తనాలు, స్థానికంగా ఉన్న వ్యవసాయ శాఖ అధికారుల సైన్టిఫిక్ గా రైతులకి అవగాహనా సదస్సులు నిర్వహించి రైతులకు ఆర్థిక భరోసా కల్పించే విదంగా కృషి చేయాలని, తాము నమ్ముకున్న భూమిల్ని పంటపండితేనే రైతులు అందరికి అన్నం పెట్టినవారౌతారు. ఇందులో పాల్గొన్నవారు ప్రతాప్, నారాయణ రెడ్డి, కిసాన్ మిత్ర ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ రమాకాంత్ యాదవ్, రాకేష్,స్థానిక వ్యవసాయశాఖ ఏఈఓ. మనీషా తదితరులు పాల్గొన్నారు.



## పారుపల్లి భైరవ స్వామిని దర్శించుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్


**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్:** కోటపల్లి మండలం పారుపల్లి గ్రామంలో కాలభైరవ స్వామి జయంతి సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటపల్లి మండలంలోని పారుపల్లి



గ్రామంలో కొలువైన కాల భైరవ స్వామి జయంతి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేసి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులు. అనంతరం శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కార్కూరి రామచందర్, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, వేమనపల్లి మాజీ ఎంపీటీసీ రుద్రబట్ల సంతోష్, కాసిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు రత్నం ప్రదీప్ మరియు బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

## రాజుల తండా గ్రామస్తుల హనుమాన్ శోభయాత్రలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

**నేరడిగొండ, సూర్య మేజర్ న్యూస్** యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతిఒక్కరు సన్మార్గంలో నడవడానికి కృషి చేయాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. సోమవారం మండలంలోని రాజుల తండా గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల ఆహ్వాన మేరకు ఆడే గజేందర్ హాజరయ్యారు. గ్రామస్తులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన శోభయాత్ర బుద్ధికొండ శ్రీశబరిమాత ఆశ్రమం నుండి నిర్వహించిన శోభయాత్రలో పాల్గొన్నారు. అనంతరం మహారాజ్ ల ఆశీర్వాదం తీసుకొని హనుమాన్ విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.గ్రామస్తులతో కలిసి నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



## స్సీ, ఎస్టీ, బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

### - సేవా లాల్ సేన జాతీయ వ్యవస్థాపక చైర్మన్ ప్రేమ్ చంద్ నాయక్ పిలుపు

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్రంలో హక్కుల సాధన కోసం ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలంతా ఏకతాటిపైకి రావాలని సేవా లాల్ సేన జాతీయ వ్యవస్థాపక చైర్మన్ ప్రేమ్ చంద్ నాయక్ పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం రాజ్యాధికారం లక్ష్యంతో చేపట్టిన ప్రజా రగ్ జోల్ యాత్ర సోమవారం బెల్లంపల్లి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ తో కలిసి మాట్లాడారు.గిరిజనుల హక్కుల సాధన కోసం ఈ నెల 8న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లిలో ప్రారంభమైన ప్రజారగ్ జోళ్ యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. పాలక ప్రభుత్వాలు ఓట్లు దండుకొని ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీల సమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో లంబాడీలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించి అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఇప్పటివరకు లంబాడీలకు ప్రాతినిధ్యం కల్పించలేదని విమర్శించారు. బంజారాలు మాట్లాడే భాషను దేశంలో అధికార భాష గా గుర్తించాలని, ఏజెన్సీ గిరిజనులకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురం రాథోడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మేర తిరుపతి నాయక్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాదవ్ గజానంద్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ కైలాస్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు ముఖ్య రమేష్ నాయక్, జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షుడు రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సిరులవేణి సింగరేణి ఆవిర్భావ వేడుకలు

**- తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి మణిహారం - ఏరియా జీఎం దేవేందర్**

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**



బొగ్గు వెలికితీతే ప్రధాన బాధ్యతగా ఆవిర్భవించిన సిరుల మాగాణి సింగరేణి వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ రోజు రోజుకు పురోగతి సాధిస్తున్న సింగరేణి 104 ఇండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఏరియాలో అంబరాన్నంటాయి. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియా జీఎం కార్యాలయంలో, సింగరేణి హై స్కూల్ మైదానంలో ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ జెండా ను ఆవిష్కరించి కేక్ కట్ చేసి కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థకు సంబంధించిన పలు డిపార్ట్మెంట్ల స్టాల్స్ ను, తినుబండారాల స్టాల్స్ ను, సేవా స్టాళ్ల ను ఏరియా జీఎం తో కలిసి సేవా అధ్యక్షురాలు జి స్వరూపరాణి దేవేందర్ లు ప్రారంభించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ 135 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రగల సింగరేణి సంస్థ ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్న సింగరేణి తెలంగాణ రాష్ట్రానికి మణిహారం అని అన్నారు. సింగరేణి చరిత్రలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్ సాధించి అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. ఉద్యోగుల శ్రమతోనే బొగ్గు వెలికి తీసే స్థాయి నుండి ప్రపంచ దేశాలతో దీటుగా అత్యాధునిక యంత్రాలను ఉపయోగించే స్థాయికి సింగరేణి ఎదిగిందని ఆయన స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తితోపాటు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి రాష్ట్ర రైతాంగానికి పారిశ్రామిక రంగానికి సింగరేణి దన్నుగా నిలుస్తోందని అన్నారు. దేశాలలోని బహిరంగ గనులలో అన్ని బొగ్గు గనులకు దీటుగా సింగరేణి సంస్థ పని చేస్తుందన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి ధ్యేయంగా కాకుండా చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి కూడా బాధ్యతగా పనిచేస్తుందన్నారు. సింగరేణి ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరగడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ



కార్యక్రమంలో విశిష్ట అతిథులు జీఎం సేఫ్టీ బిపిఏ రీజియన్ కే రఘుకుమార్, ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, సి ఎం ఓ ఏ ఐ ప్రెసిడెంట్ రమేష్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, సిఎంఓఏ ఐ అధ్యక్షులు రవి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఆసిఫ్ అన్ని డిపార్ట్ మెంట్ల హెచ్ఓడీలు, ఏరియా అధికారులు, జీఎం కార్యాలయం సిబ్బంది, సింగరేణి ఉద్యోగులు, యూనియన్ నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్మెల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**మందమర్రి, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం దివ్యాంగులతో కలిసి ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపధ్యంలో చర్చిని విద్యుత్ దీపాల వెలుగు జిలుగులతో శోభాయమానంగా అలంకరించడంతో వీక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఫాదర్ జెవిఆర్ రెక్స్ ఎస్ జె ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పట్టణానికి చెందిన దివ్యాంగులతో కలిసి క్రిస్మస్ కేకులు కట్ చేసి ఆనందోత్సవాల నడుమ అట్టహాసంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురికీ ప్రేమ పంచడానికి ఏసుక్రీస్తు మనిషి రూపంలో జన్మించారని, ప్రతి ఒక్కరు పొరుగువారి పట్ల ప్రేమ, కరుణ, సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు. దివ్యాంగుల సమక్షంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం దివ్యంగులకు బహుమతులు ప్రధానం చేశారు. ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు, భజనలు, గీతాలాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, దివ్యాంగులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# వెల్లువెత్తిన కాంట్రాక్టు కార్మికుల నిరసనలు

**- సింగరేణి యాజమాన్యం స్పందించకుంటే మరో పోరాటానికి సైతం సిద్ధం**

**- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) డివిజన్ కార్యదర్శి: గందం రవి**



**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం వివక్షను వీడాలని, చేసిన అగ్రిమెంట్ అంశాలను అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిసెంబర్ 23 సోమవారం సింగరేణి డే ఉత్సవాల సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మందమర్రి డివిజన్ పరిధిలోని రామకృష్ణపూర్ ఏరియాలో అన్ని విభాగాలలో కాంట్రాక్టు కార్మికులు నిరసన బ్యాడ్జిలను ధరించి విధులను నిర్వహిస్తూ, నిరసన చేయడంలో విజయవంతంగా కార్మిక వర్గం కదిలింది. ఈ సందర్భంగా గందం రవి ఎస్సీ కేవస్ డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ.. ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదనదంతో ఈరోజు సింగరేణి యాజమాన్యం సంస్థను ముందుకు నడుపుతుంది. కానీ వాస్తవంగా సింగరేణిలో అధికారుల కుటుంబం వేరు, పర్మినెంట్ కార్మికుల కుటుంబం వేరు, కాంట్రాక్టు కార్మికుల కుటుంబం వేరు లాగా యాజమాన్యం వ్యవహరిస్తుంది. కాంట్రాక్టు కార్మికులంటే బానిసలుగా, రెండవ తరగతి పౌరులుగా అడుగడుగునా వివక్షతని చూపిస్తుంది. కోల్ ఇండియా వేతనాలు అమలులో, కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించడంలో, క్యాంటీన్ సౌకర్యం ఇప్పించడంలో, పండగ, జాతీయ సెలవులు అమలులో, వృత్తి పన్ను మినహాయింపులు, ఖాళీ క్వార్టర్లు ఇప్పించడంలో, కేటగిరి ఆధారంగా వేతనాలు ఇవ్వడంలో, మైన్స్ చట్టం, కాంట్రాక్ట్ లేబర్ చట్టం, ఇతర చట్టాల అమలు, స్వీట్స్ పంపిణీలో, వేతనాలను సకాలంలో చెల్లించడంలో, ఇలా ప్రతి విషయంలో కాంట్రాక్టు కార్మికుల పైన యాజమాన్యం వివక్షను, నిర్లక్ష్యమే ప్రదర్శిస్తుంది. ఇవి కొన్ని మచ్చుకు మాత్రమే. ఇలా అడుగడుగునా కాంట్రాక్టు కార్మికులపై సింగరేణి యాజమాన్యం వివక్షను, నిర్లక్ష్యాన్ని పాటిస్తుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సైతం కాంట్రాక్టు కార్మికుల విషయంలో సానుకూలంగా ఉన్నామంటూనే, తీయటి మాటలు చెబుతూ, వారి వేతనాలు పెంచే విషయంలో వారి, సమస్యలు పరిష్కరించడంలో మాత్రం ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 23వ తేదీన సింగరేణి వ్యాప్తంగా సింగరేణి డే సందర్భంగా నల్ల బ్యాడ్జీలు నిరసన డిమాండ్ల బ్యాడ్జీలతో కాంట్రాక్టు కార్మికులు నిరసన తెలియజేయాలని ఇచ్చిన పిలుపుకు చాలా పెద్ద ఎత్తున కార్మిక వర్గం ఆలోచించి నిరసనలను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న అన్ని విభాగాల కార్మిక వర్గానికి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా విప్లవ వందనాలు తెలియజేస్తున్నాం అని అన్నారు. అలాగే సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల విషయంలో స్పందించి, సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు రావాలని, లేని యెడల మరో మహత్తర పోరాటానికి సైతం కార్మిక వర్గాన్ని సిద్ధం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## రైతు కష్టాలు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**- శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని**

**- ఘనంగా జాతీయ రైతు దినోత్సవం**

**లక్షెట్టి పేట రూరల్,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు చిన్న నాటి నుండే రైతుల కష్టాలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అశ్విని పేర్కొన్నారు. సోమవారం శ్రీ చైతన్య పాఠశాలలో రైతు కష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు,వారి కష్టాలు తెలుసు కున్నప్పుడే తమ గమ్యాన్ని నిర్దేశించు కుంటారున్నారు. కష్టం విలువ తెలిసిన వారు మాత్రమే ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా కష్ట పడుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సోన్, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంకం గంగామణి శ్రీనివాస్ మామ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులు అయినారని తెలియడంతో సోమవారం నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణించిన వ్యక్తి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ శాసన సభ్యులు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రామనాథ్, సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ అంకుల నాగయ్య, రాచకొండ సాగర్, సరికెల గంగన్న, మార గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మెట్టు రాజేశ్వర్, నరేష్ రెడ్డి, నరేష్, స్థానిక మండల నాయకులు తదితరులు ఉన్నారు.



# బీసీ హాస్టల్ దారిలో చెట్లను తొలగించిన కార్యదర్శి

**జన్నారం, డిసెంబరు 23, సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలోగల బీసీ హాస్టల్ కు వెళ్లే దారిలో ఉన్న ముళ్ళ పొదలను గ్రామ కార్యదర్శి రేగొండి రాహుల్ ట్రాక్టర్ చే శుభ్రం చేయించారు. గత కొన్ని నెలలుగా ఈ దారిలో ముళ్ళపొదలు, గుంతలు ఉండడంతో హాస్టల్ విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. విషయాన్ని తెలుసుకున్న బీసీ సంఘం నాయకులు ఇటీవలే ఆ రోడ్డును బాగు చేయించాలని కోరుతూ గ్రామ కార్యదర్శి రాహుల్ కు వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. స్పందించిన కార్యదర్శి రాహుల్ సోమవారం బ్లేడు ట్రాక్టర్ తో ముళ్ళ పొదలను తొలగించి దారిని ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఇబ్బందులను గమనించి దారిని శుభ్రం చేయించిన కార్యదర్శి రాహుల్ ను బీసీ సంఘం నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపాలిటీలోని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. క్రిస్టియన్ సోదరులు ప్రేమ, శాంతి, సామరస్యానికి ప్రతీకలని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని క్రిస్టియన్ సమాజం ఆరోగ్యం, విద్య, మరియు సేవామూల్యాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, క్రిస్టియన్ సోదరులు సాంఘిక సమతా సిద్ధాంతాలకు ఆచరణ రూపాన్ని అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని, క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అవసరమైన ఆర్థిక సహాయ పథకాలు, ఆశ్రమాల అభివృద్ధి, మరియు పుణ్యక్షేత్రాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. క్రిస్టియన్ సోదరులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేకంగా స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. విద్యా రంగంలో అవకాశాలు మరియు స్కాలర్షిప్స్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ,శాంతి, మానవత్వాంను పురస్కరించుకుంటుందన్నారు. ప్రజల మధ్య సామరస్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం సఖ్యసమాజం మద్దతు తీసుకుంటుందని తెలిపారు. ప్రతీ వ్యక్తి సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేస్తూ, క్రిస్మస్ పండుగ సందేశాన్ని అందరితో పంచుకున్నారు. సమాజం అంతటా స్నేహసౌహార్దాలు విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, ఆర్డీఓ హరికృష్ణ, డి ఎమ్ డబ్ల్యూ ఓ రాజేశ్వరి, ఏసిపి రవికుమార్, ఎమ్మార్వో జోష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు మూచర్ల మల్లయ్య, కౌన్సిలర్లు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## అడవుల తోనేమానవ మనుగడ

### - ఝురిలో అటవీ చట్టాలపైగ్రామస్తులకు అవగాహన

### -ఎఫ్ఆర్ఓ మజారొద్దీన్

**కెరమెరి ,సూర్య మేజర్ న్యూస్**

అడవులతోనే మానవ మానగడ సాధ్యపడుతుందని ఎఫ్ ఆర్ ఓ మజారుద్దీన్ అన్నారు అటవీ చట్టాలు సంరక్షనపై సోమవారం మండలంలోని ఝురి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్వో మాట్లాడుతూ అడవులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.అటవి జంతువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు అటవీ జంతువుల పరిరక్షణ పై అవగాహన కల్పించారు. అడవుల సంరక్షణకు ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమంగా కలప తరలిస్తే అటవి అధికారులకు తెలియజేయాలన్నారు. అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టకూడదని అది పర్యావరణానికి ముప్పు కలిగిస్తుందని అన్నారు. అటవీ జంతువుల సంరక్షణ వల్ల పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందని తెలిపారు.పంట పొలాల్లో పత్తి, కంది కర్ర లను చేన్లలో కాల్చి వేయు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ రామయ్య, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శ్రీరాంపూర్, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలోసోమవారం సింగరేణి ఆవిర్భావ



దినోత్సవ వేడుకలు జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మైదానంలో ఉదయం పలు స్టాల్ లను ప్రారంభించి పరిశీలించారు, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు మంచినీరు, క్యాంపు ఫైర్ ఏర్పాటు చేశారు. సింగరేణి మైనింగ్ కి సబంధించి, ఏర్పాట్లు చేసిన స్టాల్స్ పలువురిని ఆకర్షించాయి. వేడుకల్లో సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పర్సనల్ డిజిఎం అరవిందరావు, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు మాలతి, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, గుర్తింపు సంఘం నాయకులు బాజీ సైదా, సింగరేణి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**బెల్లంపల్లి, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గానికి చెందిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు 195, మంది లబ్ధిదారులకు 19,522,620 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆర్డీఓ హరికృష్ణ, తదుపరి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ కళ్యాణానికి కష్టం రాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, సంబంధిత అధికారులు, ఎమ్మార్వో, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## తవక్కల్ పాఠశాలలో ఘనంగా క్రిస్టమస్, గణిత దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్‌లోని తవక్కల్ పాఠశాలలో గణిత దినోత్సవ, ముందస్తు క్రిస్టమస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ శ్రీ అబ్దుల్ అజీజ్ పాల్గొని మాట్లాడుతూ.. గణిత




శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని వివరించారు. క్రిస్టియన్ ల ఆరాధ్య దేవుడైన జీసస్ సందేశం వివరించారు. తమ పాఠశాలలో అన్ని మతాలకు సంబంధించిన పండుగలను నిర్వహిస్తామని తెలియచేశారు . అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు 100 కు పైగా మాథ్స్ ప్రాజెక్ట్ ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్కేపీ సిహెచ్‌లో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా ఆర్కేపీ సిహెచ్ లో సోమవారం ఉదయం



ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్న సింగరేణి కార్మికులు, ముందుగా జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు, అనంతరం వక్తలు మాట్లాడుతూ.. సింగరేణి తల్లి ఎంతో మంది ప్రత్యక్షం గను పరోక్షంగా ఆధారపడి బతుకుతున్నారని ప్రతి కార్మికుడు అంకిత భావంతో పనిచేసి సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు, సింగరేణి వ్యాపార విస్తరణ లో భాగంగా నైని లో బొగ్గుతవ్వకాలు చేపడుతుందని, థర్మల్ కరెంటు తయారీలో ను సోలార్ పవర్ అంటూ భావితరాలకు ఉపయోగ పడుతుందాని అన్నారు,ఈ కార్యక్రమంలో సి ఎస్ పి డివైస్ఇ జాకీర్ హుస్సేన్, అధికారులు, ఏఐటీయుసి ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, ఫోర్ మెన్ శ్రీనివాస్, మురళీకృష్ణ గంగాధర్, క్లరికల్ స్టాఫ్ నరేంద్ర శ్రీకాంత్ తిరుపతి, క్వాలిటీ డిపార్ట్మెంట్ నుండి ప్రవీణ్ మరియు చంద్రు ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని అస్థిపంజరం లభ్యం

**తిర్యాని డిసెంబర్23 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలోని సుంగ పూర్ గ్రామపంచాయతీలో గల దానపూర్ గ్రామ శివారులో గుర్తుతెలియని ఆస్తిపంజరం సోమవారం రోజున పోలీసులకు లభ్యమైంది.రేబ్బెన సర్కిల్ సిఐ బుద్దే స్వామి తెలిపిన వివరాల ప్రకారం దానాపూర్ గ్రామ శివారులో గొర్ల కాపరి టేకం రాజు తన గొర్లను మేపుకుంటూ ఆదివారం రోజున అడవి ప్రాంతం వెళ్లగా ఆస్తిపంజరం దానికి సంబంధించిన స్వెటర్, లుంగీ కనిపించగా వెంటనే అతను పోలీసులకు సమాచారం అందించాడని తెలిపారు. అతని సమాచారం మేరకు తిర్యానీ పోలీసుల ఆధ్వర్యంలో సంఘటన స్థలంలో పరిశీలించగా గత నవంబర్ మాసంలో తనకు అత్తమ్మ అయినా మారుబాయి పై అత్యాయత్నం చేసి అడవిలోకి పారిపోయిన అత్రం రాజు ఆస్తిపంజరంగా అనుమానించిన పోలీసులు ఈ విషయానికి సంబంధించి రాజు తల్లి గంగుబాయిని వివరణ కోరారు. సంఘటన స్థలనికి వచ్చిన అతని తల్లి సంఘటన స్థలంలో మృతుడు ధరించిన స్వెటర్, లుంగీని గుర్తించి, మృతి చెందింది తన కుమారుడు రాజు అనే పోలీసులకు తెలిపింది.రాజు మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని రాజు తల్లి తెలపడంతో గంగుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సిఐ బుద్దే స్వామి తెలిపారు. తిర్యానీ ఎస్ఐ మాధవ్ గౌడ్, పోలీస్ సిబ్బంది, వైద్యులు తదితరులు ఉన్నారు.